



నేటి నుంచి

ఇంటర్ పరీక్షలు

- జిల్లాలో 38 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 25,425 మంది విద్యార్థులు

అమలాపురం, ఫిబ్రవరి 29 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు కలెక్టర్ హిమాన్షుశుక్లా ఆదేశాలతో ఇంటర్మీడియట్ బోర్డుకు చెందిన జిల్లా అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలో ఉన్న జిరాక్స్, కంప్యూటర్ సెంటర్లను పరీక్షల సమయంలో మూసివేయాల్సింది గా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో 38 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రథమ సంవత్సరం రెగ్యులర్ 11,042, ఒకేషనల్ 2,894... మొత్తం 13,936 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ 9,269, ఒకేషనల్ 2,040... మొత్తం 11,309 మంది పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు ఉదయం 8.30నుంచి 9 గంటల లోపు పరీక్షా కేంద్రా లకు విధిగా హాజరుకావాలి. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. పరీక్ష ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరుగుతుంది. గతంలో మాదిరిగా అర గంట ముందు పేపరు ఇచ్చి వెళ్లిపోయే విధానానికి అధికారులు ఈసారి బ్రేక్ వేశారు. 12 గంటలు అయ్యాకే బయటకు వెళ్లాలి. రెండు ఫ్లయింగ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశారు. ప్రశ్నపత్రాలను 14 స్టోరేజీ కేంద్రాల్లో ఉంచినట్టు అధికారులు తెలిపారు. నిర్వహణ, పరీక్షలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు 95503 35191 నెంబరుకు ఫిర్యాదు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు అధికారి సోమశేఖరరావు తెలిపారు.

కాగా ఫీజు కట్టలేదనే సాకుతో కొన్ని కళాశాలల యజమాన్యాలు హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్న తీరుపై పలువురు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఒత్తిడి వద్దు.. ప్రశాంతంగా రాయండి!



పరీక్షల వేళ ఒత్తిడిని అస్సలు దరిచేయనీయకూడదు. పరీక్షలకు ఇంటి వద్ద నుంచి బయలుదేరడం దగ్గర నుంచీ పరీక్ష రాసి బయటకు వచ్చేవరకూ మానసికంగా భయపడకూడదు. ఒత్తిడి పడడం వల్ల తెలిసిన సమాధానాలను కూడా మరిచి పోయే ప్రమాదం ఉంది. ప్రశ్నపత్రం అందుకొన్న తర్వాత ప్రశాంతంగా ఓ ఐదు నిమిషాలు చూసుకొని బాగా సమాధానాలు తెలిసిన ప్రశ్నలతో మొదలుపెట్టాలి. తర్వాత కొంత తెలిసినవి, చివరిలో రావనుకొని వదిలేసిన ప్రశ్నలకు సమాధానాల కోసం ప్రయత్నించాలి. జవాబులు ఎంత అవసరమో అంతే రాస్తే సమయం కలిసి వస్తుంది. బాగా తెలుసునని రాసుకుంటూపోతే సమయం వృథా అవుతుంది. అందువల్ల సమయాన్ని అంచనా వేసుకుంటూ జవాబులు రాసుకోవాలి. ఈ క్రమంలో జవాబు పత్రాలపై ప్రశ్నల నంబర్లను వేయడంలో జాగ్రత్త వహించాలి. జవాబు పత్రాలపై ఇన్విజిలేటర్ల సూచనలను పాటిస్తూ హాల్ టికెట్ నంబరు తదితరాలు నింపాలి. మరుసటిరోజు పరీక్షలకు అవసరమైన వాటిని.. అంటే స్కేలు, పెన్సిలు, పెన్నులు, డయాగ్రాం వేసే వస్తువులు, హాల్ టికెట్‌లను ఒకచోట పెట్టుకుంటే పరీక్షకు బయలుదేరే సమయంలో హైరానా పడాల్సిన అవసరం ఉండదు. పరీక్ష జరుగుతున్న రోజుల్లో సాత్వికాహారం తీసుకోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలి. పిల్లలు ప్రశాంతంగా ఉండే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలి. పరీక్ష రోజుల్లో సరిపడా నిద్ర చాలా అవసరం. నిద్ర లేకపోతే ఆ ప్రభావం పరీక్షపై పడుతుంది. అందువల్ల రివ్యూ చేసుకున్నా సమయానికి నిద్రపోవాలి. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. అంటే 8గంటలకల్లా పరీక్ష కేంద్రం వద్ద ఉండేలా ఇంటి నుంచి బయలుదేరాలి.

● సామాజిక బాధ్యతను గుర్తెరిగి..

పరీక్షలకు బయలుదేరే విద్యార్థులు తారసపడితే.. వారికి అవసరమైతే ఆటోవాలాలు ఇతర వాహనదారులు ఆ విద్యార్థులను పరీక్ష కేంద్రాల వద్దకు చేర్చడం సామాజిక బాధ్యతగా గుర్తెరగాలి. ఒక్కోసారి బస్సులు ఆలస్యం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. అలాంటి వాళ్లను వాహనదారులు ఆయా పరీక్ష కేంద్రాల వద్దకు సకాలంలో తీసుకువెళ్లాలి.



ముంగండ తాగునీటి ప్రాజెక్టు


> కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యమంటూ ప్రకటనలు గుప్పిస్తున్నాయి. కానీ తాగునీటిని గ్రామాల్లోకి పంపిణీ చేసే తాగునీటి ప్రాజెక్టులను విస్మరిస్తున్నాయి. కొన్నిచోట్ల ప్రాజెక్టులు నిర్మించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం వాటి ఆధునికీకరణ మాటే మరిచింది. దీంతో దీర్ఘకాలిక ప్రాజెక్టులు అధ్వానంగా మారుతున్నాయి. గ్రామాల్లో తాగునీటి అవసరా లు పెరుగుతున్నా అందుకు అనుగుణంగా ప్రాజెక్టులను మార్పు చెయ్యకపోవడంతో రాబోయే రోజుల్లో తాగునీటి కష్టాలు ఏర్పడనున్నాయి. ఇప్పుడే ఎండలు పెరిగిపోతుండడంతో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉంది.

ఈ వేసవికైనా...

- ముంగండ తాగునీటి ప్రాజెక్టును ఆధునికీకరించేనా!
- పూర్తిస్థాయిలో తాగునీరు అందేనా!
- ఈ ప్రాజెక్టు ద్వారా 10 గ్రామాలకు తాగునీరు
- ప్రస్తుతం 36వేల జనాభాకు 16 లక్షల లీటర్ల నీరు పంపిణీ
- మరో 7 లక్షల తాగునీరు పంపిణీకి వాటర్ ట్యాంకులు సిద్ధం
- ప్రస్తుతం ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్‌తో శుద్ధీకరణ
- మైక్రో ఫిల్టర్ ఏర్పాటుతో పూర్తిగా తాగునీరు
- ఆధునికీకరణకు రూ.1.50 కోట్లు అవసరం



ముంగండ తాగునీటి ప్రాజెక్టులో ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్ (పైన) ఏర్పాటు చేయాల్సిన మైక్రో ఫిల్టర్



పి.గన్నవరం, ఫిబ్రవరి 29: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తాగునీటి ప్రాజెక్టులు (చెరువులు)తో పని లేకుండా నేరుగా గోదావరి జలాల నుంచి గ్రామాల్లో వాటర్ ట్యాంకులకు తాగునీరు పంపిణీ చేసే విధంగా ఐదేళ్ల క్రితం వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును తెరమీదకు తెచ్చారు. కానీ నిధుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చెయ్యడంతో ప్రస్తుతం ఆ ప్రాజెక్టు సర్వేలతోనే సరిపెట్టుకుంది. పి.గన్నవరం మండలంలోని ముంగండ గ్రామంలో నిర్మించిన తాగునీటి ప్రాజెక్టును 2010లో అప్పటి సీఎం కొణిజేటి రోశయ్య ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముంగండ, పోతవరం, లంకలగన్నవరం, పి.గన్నవరం, వైవీ పాలెం, కె.ఏనుగుపల్లి, వై.కొత్తపల్లి, ఆర్.ఏనుగుపల్లి, ముంగండపాలెం, కె.ముంజవరం గ్రామాల్లోని సుమారు 36వేల జనాభాకు తాగునీరు అందుతుంది. ప్రస్తుతం 15 ట్యాంకుల ద్వారా 16 లక్షల లీటర్ల నీటిని ఈ ప్రాజెక్టు అందించింది. నూతనంగా పి.గన్నవరం, కె.ముంజవరం, ముంగండపాలెం, కె.ఏనుగుపల్లి గ్రామాల్లో నూతనంగా మరో ఏడు ట్యాంకుల నిర్మాణం జరగడంతో వాటి ద్వారా మరో ఏడు లక్షల లీటర్ల తాగునీరు అదనంగా అందించాల్సి వుంది. దీంతో ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్ స్థానే నూతనంగా రూ.25లక్షల వ్యయంతో మైక్రోఫిల్టర్ (ఫిల్టర్, ప్లాట్‌ఫామ్) ఏర్పాటు చేయాల్సి వుందని సంబంధిత అధికారులు చెప్తున్నారు. మైక్రో ఫిల్టర్ ఏర్పాటు చేస్తే పది గ్రామాలకు పూర్తిస్థాయిలో (23 లక్షల లీటర్లు) తాగునీరు అందించే అవకాశం ఉంది. ప్రస్తుతం ట్యాంకులు నిర్మించినప్పటికీ వాటి నిర్వహణ, శుద్ధీకరణ దృష్టిలో ఉంచుకుని తాగునీటి పంపిణీ జరగనుంది. అయితే ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఆధునికీకరణ చేయాలంటే రూ.1.50 కోట్లు అవసరమవుతాయని అధికారుల అంచనా. ఈ నిధులతో చెరువు చుట్టూ రక్షణ గోడ, దిగబడిన చోట బలపర్చడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసుకోవచ్చు.

ప్రస్తుతం నిర్మించిన ఏడు వాటర్ ట్యాంకులతో పాటు మరో ఆరింటి నిర్మాణానికి ఇటీవలే మండల పరిషత్‌లో ఆయా గ్రామాల శిలాఫలకాలను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. పోతవరం, ముంగండ, వై.కొత్తపల్లి, లంకలగన్నవరం గ్రామాల్లో నాలుగు వాటర్ ట్యాంకులు, బోర్ వాటర్ ద్వారా తాగునీరు అందించే పప్పులవారిపాలెం, ఆదిమూలంవారిపాలెం గ్రామాల్లో రెండు వాటర్ ట్యాంకులు నిర్మించనున్నారు. వీటి నిర్మాణం జరిగితే మరో 1.50 లక్షల లీటర్ల తాగునీరు అవసరం నిత్యం ఉంది.

నరేంద్రపురంలో తాగునీటి ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేశారు... కానీ మంజూరు కాలేదు

నరేంద్రపురం పరిసర గ్రామాలైన కుందాపల్లి, ఉడిమూడి, గంటి పెదపూడి, బెల్లంపూడి, రాజులపాలెం తదితర గ్రామాల్లో బోరునీటి ద్వారానే ట్యాంకులకు తాగునీరు అందించి తద్వారా గ్రామ ప్రజలకు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే కుందాలపల్లి శివారు పప్పులవారిపాలెం, ఉడిమూడి శివారు ఆదిమూలంవారిపాలెం గ్రామాల్లో నూతనంగా రెండు వాటర్ ట్యాంక్‌లు నిర్మించనున్నారు. ఈక్రమంలోనే ఆయా గ్రామాలకు శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు నరేంద్రపురంలో చెరువును తాగునీటి ప్రాజెక్టుగా తీర్చిదిద్దడానికి రూ.32 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. కానీ అవి ప్రభుత్వాల వద్ద ఉన్నప్పటికీ నేటికీ ఆచరణకు నోచుకోలేదు.



వరసిద్ధి వినాయకస్వామిని దర్శించుకుంటున్న రాజేష్

ప్రచారానికి శ్రీకారం

- అయినవిల్లి నుంచి ప్రారంభించిన మహాసేన రాజేష్
- టీడీపీ, జనసేన కీలక నేతలు సహా కేడర్ దూరం

అయినవిల్లి, ఫిబ్రవరి 29: పి.గన్నవరం ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి సరిపెల్ల రాజేష్ (మహాసేన రాజేష్) గురువారం ప్రచా రానికి శ్రీకారం చుట్టారు. తొలుత ఆయన అయినవిల్లి శ్రీసిద్ధివినాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాలభైరవస్వామి, కేశవ స్వామి, అన్నపూర్ణాదేవి, విశ్వేశ్వరస్వామి ఆలయాల్లో కూడా పూజలు జరిపారు. ఆయనకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, కుడుపూడి బుజ్జి, కాకర శ్రీనివాస్, బొబ్బా ప్రతాప్‌కుమార్, కొరపల్లి శ్రీనివాస్, జనసేన నేత మద్దా చంటి, టీడీపీ నాయకులు అక్కిశెట్టి దుర్గారావు, వేటుకూరి రమేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజేష్ ఆలయ బయట ఉన్న వంగవీటి రంగా విగ్రహానికి పూలమాల వేసి విగ్రహాన్ని ముద్దాడారు. కాగా రాజేష్ ప్రచారం ప్రారంభ కార్యక్రమానికి టీడీపీ, జనసేన ఇన్‌చార్జిలు సహా ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు దూరంగా ఉన్నారు. ఈ సందర్భంగా రాజేష్ విలేకరులతో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. సీఎం జగన్ ఓడిపోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. టీడీపీ, జనసేన 165 స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని రాజేష్ వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన కార్యకర్తల ఆకాంక్షలు, అభిప్రాయాలకు అనుగుణంగా నడుచుకుంటానని చెప్పారు.

రావులపాలెం మండలం ఊబలంక రీచ్‌లో ఇసుక లోడింగ్ చేస్తున్న దృశ్యం (పాత చిత్రం)





ఇసుక రీచ్‌ల్లో

జీఎస్టీకి శఠగోపం!

ప్రభుత్వ ఆదాయానికి రూ.4 కోట్లు గండి... చోద్యంచూస్తున్న వాణిజ్య పన్నుల శాఖ అధికారులు

ఆత్రేయపురం, ఫిబ్రవరి 29: కోనసీమ జిల్లాలో ఇసుక అమ్మకాల ద్వారా ప్రభుత్వానికిరావాల్సిన ఆదాయంలో భారీగా గండి పడుతోంది. రీచ్‌ల్లో జరుగుతున్న అమ్మకాలపై 5శాతం పన్ను విధించి వే బిల్లులు మంజూరు చేయాల్సిన ప్రతిమా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్వాహకులు అడ్డూఅదుపూ లేకుండా అమ్మకాలు సాగిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జీఎస్టీ బిల్లులు లేకుండానే అమ్మకాలు యథేచ్ఛగా జరుపుతున్నారు. గత మూడు నెలల కాలంలో జిల్లావ్యాప్తంగా ఇసుక రీచ్‌ల నిర్వహణలో జీఎస్టీ రూపంలో సుమారు రూ.4కోట్ల ఆదాయానికి గండి పడింది. జీఎస్టీ లేని బిల్లులతో అక్రమ రవాణా విచ్చలవిడిగా జరుగు తున్నా వాణిజ్య పన్నుల శాఖ గాఢ నిద్రలో ఉంది. మరోపక్క ఇసుక రవాణా లారీలపై కొరడా ఝుళిపించకుండా చోద్యంచూడడం వెనుక కూడా అనేక అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని ఆత్రేయపురం, రావులపాలెం, ఆలమూరు, పి.గన్నవరం మండలాల్లోని ర్యాంపుల్లో ప్రతిమా కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు సాగించింది. సగటున రోజుకు ఒక్కో రీచ్ నుంచి 400 లారీల్లో సుమారు 6వేల టన్నుల ఇసుక అమ్మకాలు సాగాయని లెక్కలు చెప్తున్నాయి. ఈ విధంగా గత రెండు నెలల కాలంలో ఒక్కో రీచ్ నుంచి రోజుకు 24వేల టన్నుల వంతున జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 14లక్షల టన్నుల ఇసుక అమ్మకాలను ప్రతిమా కంపెనీ నిర్వాహకులు చేపట్టారు. అయితే కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ రంగానికి వినియోగించే మెటీరియల్‌పై 5శాతం పన్ను విధించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా రీచ్‌ల్లో టన్ను ఇసుకను రూ.600కు విక్రయిస్తున్నారు. ఆ లెక్కల ప్రకారం గత రెండు నెలల కాలంలో రీచ్‌ల ద్వారా సుమారు రూ.84 కోట్ల అమ్మకాలు జరిగినట్టు అంచనా వేస్తున్నారు. ఈ మొత్తంలో 5 శాతం జీఎస్టీ అంటే వాణిజ్య పన్నుల శాఖకు రూ.4 కోట్లు రావాల్సి ఉంది. కానీ ఒక్క రూపాయి కూడా ముట్టలేదు. చిరువ్యాపారులు రూ.50వేలకు మించి అమ్మకాలు సాగిస్తే వే బిల్లులపై జీఎస్టీ విధించాలనే నిబంధన కచ్చితంగా అమలు చేయాలి. అయితే ఎటువంటి జీఎస్టీ లేకుండా అక్రమ వే బిల్లులతో కోట్లాది రూపాయల మేర ఇసుక రవాణా చేస్తున్నలారీలవైపు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం



ప్రసంగిస్తున్న సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి లక్ష్మణరెడ్డి

'ప్రజాస్వామ్య రక్షణకు యువత ఓటింగ్‌లో పాల్గొనాలి'

అల్లవరం, ఫిబ్రవరి 29: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు యాభై శాతం ఉన్న యువత విధిగా ఓటింగ్‌లో పాల్గొనాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పిలుపునిచ్చారు. ఓడలరేవు బీవీసీ కళాశాలలో 'ఓటు వేద్దాం... ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం' పేరిట గురువారం కళాజాత నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వీఎస్‌పీ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సభలో లక్ష్మణరెడ్డి ప్రసంగించారు. గత చట్టసభల్లో మేధావులు, దేశభక్తులు ఉండే వారని... నేడు క్రిమినల్స్, ధనార్జనాపరులు, కాంట్రాక్టర్లు ఉంటున్నారన్నారు. రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ దేశంలో అత్యధిక ఎన్నికల వ్యయం జరిగే రాష్ట్రంగా మారిందన్నారు. ఇసుక, మట్టి, గనులు, మద్యం మాఫియా, ఫ్యాక్షనిస్టులు ఎన్నికల్లో పోటీపడుతున్నారన్నారు. వలంటీర్లను ఎన్నికలకు దూరంగా ఉంచాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిందన్నారు. పార్టీ వారిని పోలింగ్ ఏజెంట్లుగా వాడుకునే ప్రమాదం ఉందన్నారు. ప్రజా సాంస్కృతిక వేదిక ఆర్.రాజేష్ ఆధ్వర్యంలో కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. డాక్టర్ టీవీ జనార్దనరావు, డాక్టర్ శ్రీపాద రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలు
విజయవంతం చేయాలి

ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజప్ప



ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, ఫిబ్రవరి 29: పంచారామ పుణ్యక్షేత్రమైన సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో మార్చి 6 నుంచి 11 వరకూ జరుగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను అందరి సహకారంతో విజయవంతం చేయాలని, భక్తులకు సులభరీతిలో దర్శనాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. భీమేశ్వరాలయంలో ఉత్సవ ఏర్పాట్లపై పలు శాఖల అధికారులు, భక్తకమిటీ ప్రతినిధులు, దేవదాయాధికారుల సమక్షంలో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఆలయ ఈవో బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాజప్ప హాజరయ్యారు. వివిధ శాఖల ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలపై సమీక్షించి తగు సూచనలు చేశారు. అలాగే వైశ్యయూత్ అసోసియేషన్‌చే పదివేల మందికి అన్నదానం, భీమేశ్వరా అన్నదాన కమిటీచే అన్నదానం, వివిధ స్వచ్ఛంద సంస్థలచే చిన్నారులకు పాలు, రొట్టెలు, అల్పాహారం, మంచినీటి ప్యాకెట్లు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలపై సమీక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకునే భక్తులకు స్నానాదికాలు అనంతరం శీఘ్రంగా స్వామి, అమ్మవారి దర్శనాలు త్వరతగతిన అయ్యేందుకు క్యూలైన్లను క్రమబద్ధీకరణ చేయాలన్నారు. ఉత్సవాల పోస్టర్‌ను చినరాజప్ప, దవులూరి సుబ్బారావు, ఆలయ ఈవో నీలకంఠం, మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు ఆవిష్కరించారు.



ప్రసంగిస్తున్న స్వామీజీ భారతి మహాస్వామి

శివతత్వాన్ని అందరూ అలవర్చుకోవాలి

- శృంగేరి శ్రీ వీరుపాక్ష శ్రీ పీఠాధిపతులు

జగ్గంపేట, ఫిబ్రవరి 29: శివతత్వం అందరూ అలవర్చుకోవాలని శృంగేరి శ్రీ వీరుపాక్ష శ్రీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జగద్గురు గంబీరానంద భారతి మహాస్వామి అన్నారు. కాకినాడజిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి పార్థివ లింగ మహారుద్రాభిషేకం గురువారం 4వ రోజుకు చేరుకుంది. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు పీటలపై కూర్చుని అమరేశ్వర స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శృంగేరి శ్రీ వీరుపాక్ష శ్రీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జగద్గురు గంబీరానంద భారతి మహాస్వామి హాజరై మహారుద్రాభిషేకంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాస్వామి మాట్లాడుతూ పార్థివం అంటే శరీరమని, మన శరీరంతో రూపొందించిన ఈ కోటి పార్థివ శివలింగాలు అభిషేకం శివుడికి అత్యంత ఇష్టమైనదని శివతత్వం అందరూ అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సాసా సతీష్, జీను మణిబాబు, అడబాల భాస్కరరావు, సుంకవిల్లిరాజు, పాలచర్ల సత్యనారాయణ, యల్లమిల్లి సీఎం, గోడే బాల, భక్తజనం పాల్గొన్నారు.

డొంకరాయి పవర్ కెనాల్ పనులు ప్రారంభం



పనులు పరిశీలిస్తున్న సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ శ్రీధర్, ఇతర ఇంజనీర్లు

మోతుగూడెం, ఫిబ్రవరి 29: సీలేరు కాంప్లెక్స్‌లో డొంకరాయి పవర్ కెనాల్ నిర్వహణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. డొంకరాయి జల విద్యుత్‌కేంద్రంలో విద్యుదుత్పత్తి అనంతరం విడుదలైన నీరు పొల్లూరు జల విద్యుత్ కేంద్రానికి 16కిలోమీటర్లు పొడవైన పవర్ కెనాల్ ద్వారా అందజేస్తారు. ఈ పవర్ కెనాల్‌కు ఏటా నిర్వహణ పనులు చేపడుతుంటారు. ఈ ఏడాది కూడా పవర్ కెనాల్ నిర్వహణకు అధికారులు అనుమతులు కోరారు. వేసవి ఇబ్బంది దృష్టిలో పెట్టుకుని ఫిబ్రవరి 10నుంచి సీలేరు కాంప్లెక్స్‌లో విద్యుదుత్పత్తి నిలిపివేశారు. ఈ నేపథ్యంలో విద్యుదుత్పత్తి ప్రారంభించేలోపే నిర్వహణ పనులకు అనుమతులు ఇవ్వాలన్నారు. ఈ పనులను సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ బొడ్డు శ్రీధర్, సివిల్ ఎస్ఈ సివిల్ కేవీ ప్రసాద్‌కుమార్, డొంకరాయి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్ పరిశీలించారు.

ఆరోగ్యమిత్రలపై బదిలీ కత్తి



- పీహెచ్‌సీ ఆరోగ్యమిత్రలకు పూర్తిగా మంగళం పాడిన వైసీపీ ప్రభుత్వం
- సచివాలయ ఏఎన్ఎంలకు అదనపు బాధ్యతలు అప్పగింత
- ప్రక్షాళన పేరుతో స్థానచలనం?
- 17ఏళ్లుగా చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న ఆరోగ్యమిత్రలు
- పనిచేసే ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీ చేసే యోచన
- పథకం నిర్వీర్యమయ్యే అవకాశం
- ఆందోళనలో ఆరోగ్యమిత్రలు

పేదరికం కారణంగా ఏఒక్కరూ నాణ్యమైన వైద్యానికి దూరం కాకూడదన్న ఉద్దేశంతో అందరికీ ఉచిత కార్పొరేట్ వైద్యం అందేలా మరింత మెరుగ్గా ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తామని చెప్పి ప్రభుత్వం ఆ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా పథకంలో రోజురోజుకూ కొత్తమార్పులు తీసుకువస్తున్నారు. గ్రామస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలకు ఇప్పటికే వైసీపీ ప్రభుత్వం మంగళం పాడింది. దీంతో కొన్నేళ్లుగా పీహెచ్‌సీల్లో అరకొర వేతనాలతో పని చేసిన ఆరోగ్యమిత్రలు కనుమరుగయ్యారు. పైగా వారిని నెట్‌వర్క్ మిత్రాలుగా మార్పు చేసేశారు. ఇప్పుడు మళ్లీ వారిని దూర ప్రాంతాలకు బదిలీ చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ పథకం నిర్వీర్యమైపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెద్దాపురం, ఫిబ్రవరి 29: డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలను ఉద్యోగాలనుంచి పొమ్మన కుండా పొగపెడుతోంది వైసీపీ ప్రభుత్వం. ఈఉద్యోగాలనే నమ్ముకుని 17ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రాల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైంది. వారిపై ప్రభుత్వం బదిలీ కత్తిని ప్రయోగించేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అసలే అరకొర వేతనాలతో నెట్టుకొస్తున్న వారిపై బదిలీ కత్తిని ప్రయోగిస్తారన్న విషయంతో ఆరోగ్యమిత్రలు అయోమయంలో పడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో అయినా తమ బతుకులు బాగుపడతాయని ఆశించి భంగపడడంతో వారికి ఏం చేయాలో తోచడం లేదు. ప్రస్తుతం పనిచేసే ప్రాంతంనుంచి 20 కిలోమీటర్ల పరిధిలో వారిని మార్చేలా ప్రభుత్వం సమాయత్తమవుతునట్లు ఆరోగ్యమిత్రలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆరోగ్యమిత్రలు గందరగోళంలో పడ్డారు. దీనిపై ఇప్పటికే మిత్రాలనుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిరుద్యోగులపై ఇటువంటి బదిలీ ప్రయోగాలు చేయడం ఏంటని వారు లోలోపల రగిలిపోతున్నారు. ఆరోగ్యమిత్రలను బదిలీ చేస్తే పథకం నిర్వీర్యమయ్యే అవకాశం ఉందని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

17ఏళ్లుగా చాలీచాలని వేతనాలే..

17 ఏళ్లుగా అరకొర వేతనాలకు పనిచేస్తున్న తాము పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు చాలా కష్టపడ్డామని, గ్రామీణ ప్రాంత రోగులకు సైతం ఉచిత కార్పొరేట్ వైద్యాన్ని అందించడానికి తామెంతో చిత్తశుద్ధితో పనిచేసినట్లు ఆరోగ్యమిత్రలు చెబుతున్నారు. తమ కృషివల్ల ఇప్పటివరకూ ఈపథకానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పదుల సంఖ్యలో అవార్డులు వచ్చినట్లు ఆరోగ్యమిత్రలు చెబుతున్నారు. తమకు ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భావించామని, మళ్లీ ఈ బదిలీ ప్రక్రియను తెరమీదకు తీసుకురావడంతో తమకు ఏంచేయాలో తెలియడం లేదని వారు వాపోతున్నారు.

బదిలీతో పథకం నిర్వీర్యమయ్యే అవకాశం

స్థానికంగా పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలను ప్రస్తుతం పనిచేసే ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం ద్వారా పథకం నిర్వీర్యమయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా పీహెచ్‌సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రులు, అర్బన్ హెల్త్ సెంటర్లలో 200మంది వరకూ ఆరోగ్యమిత్రలు పనిచేస్తున్నారు. కాకినాడ జిల్లాకు సంబంధించి 79 నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉండగా 80మంది ఆరోగ్యమిత్రలు పనిచేస్తున్నారు. ప్రభుత్వ, నెట్‌వర్క్ ఆస్పత్రులు కలిపి 249 ఆస్పత్రుల్లో రోగులకు వైద్య సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం ఆరోగ్యమిత్రలు పనిచేసే ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి బదిలీ చేస్తే చాలీచాలని జీతంతో ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనుకావడమే కాకుండా పథకం అమలు మరింత దిగజారిపోయే ప్రమాదం ఉంది. తమకు ఇచ్చే వేతనంలో కోతలు మినహాయించుకుంటే తమకు చేతికి అందే రూ.13,500 వేతనంతో తాము సుదూర ప్రాంతాలకు వెళ్లి ఏవిధంగా పనిచేయగలమని, పైగా బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అని, తమకు టీఏ, డీఏలు సైతం లేవని చెబుతున్నారు. తమను ఈవిధంగా వేధించడం ఎంతవరకూ సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. పథకం విజయవంతంగా కొనసాగాలంటే ఎక్కడున్న వారిని అక్కడే ఉంచి, తమకు పూర్తిస్థాయిలో ఉద్యోగ భద్రతను కల్పించాలని ఆరోగ్యమిత్రాలు కోరుతున్నారు. పథకంలో మార్పులు చేస్తే సరిపోతుందని ఆరోగ్యమిత్రాలు భావిస్తున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో నియమితులైన ఆరోగ్యమిత్రలు ప్రజాపథం, రచ్చబండ, తదితర కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించడంతోపాటు ప్రజల్లో పథకానికి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేశారు. ఆరోగ్యమిత్రలు స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలతో సత్సంబంధాలు కలిగి ఉండడంతో పథకం మరింత విస్తృతమయ్యే అవకాశం ఉంది.

ట్రస్ట్ నిర్ణయం మేరకే ఏ నిర్ణయమైనా..

ట్రస్ట్ నిర్ణయం మేరకే ఏదైనా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం బదిలీల విషయంపై స్పష్టత ఇంకా లేదు. ప్రస్తుతం ఆరోగ్యమిత్రలు ఎవరెవరు ఎక్కడెక్కడ పనిచేస్తున్నారన్న విషయంపై వివరాలు సేకరించడం జరుగుతోంది. పీహెచ్‌సీల్లో పని చేసే ఆరోగ్యమిత్రలను నెట్‌వర్క్ ఆస్పత్రులకు సర్దుబాటు చేశాం. బదిలీ ప్రక్రియపై ఆదేశాలు రావాల్సి ఉంది.

-డాక్టర్ ఎ.రాధాకృష్ణ, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్, కాకినాడ

పెళ్లిరోజునే కడతేర్చాడు

- కాకినాడలోని జగన్నాథపురంలో కిరాతకం
- భర్త చేతిలో భార్య హతం



సంఘటనా స్థలంలో ఉన్న దివ్య మృతదేహం

దివ్య (ఫైల్)



నిందితుడు నూకరాజు

కాకినాడ క్రైం, ఫిబ్రవరి 29: అగ్నిసాక్షిగా తాళికట్టి ఎనిమిదేళ్లయ్యింది. వారికి ముత్యాల్లాంటి ఇద్దరు సంతానం. ఎనిమిదేళ్ల తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకునే పెళ్లి రోజునే అనుమానం పెనుభూతమై భార్యను అత్యంత కిరాతకంగా నరికి హతమార్చాడో కసాయి భర్త. ఈ సంఘటన గురువారం పట్టపగలు కాకినాడలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... స్థానిక జగన్నాధపురం, పప్పులమిల్లు సమీపంలోని శ్రీరాంనగర్‌కు చెందిన బొందల దివ్య (26)కు భర్త నూకరాజు, ఫస్ట్‌క్లాస్ చదువుతున్న కుమారుడు ఏడేళ్ల నిహార్, ఎల్‌కేజీ చదువుతున్న నాలుగేళ్ల కుమార్తె నిస్సీ ఉన్నారు. వారిది ఉమ్మడి కుటుంబం కాగా నూకరాజు రేకుల షెడ్‌లకు సంబంధించిన ఫ్యాబ్రికేషన్ వర్కర్‌గా పనిచేస్తుంటాడు. ఎంతో అన్యోన్యంగా సాగిన వారి దాంపత్య జీవితంలో అనుమానమనే బీజం నూకరాజు మనస్సులో నాటింది. దానికితోడు అతను తాగుడికి బానిసై తన భార్యను తరచూ మానసికంగా శారీరకంగా హింసించసాగాడు. అయినా దివ్య తన ఇద్దరు పిల్లల కోసం తన భర్త పెట్టే బాధలను దిగమింగుకుంటూ సంసారాన్ని ఈదసాగింది. గురువారం ఆ భార్యాభర్తల ఎనిమిదో పెళ్లిరోజు రానే వచ్చింది. ఎన్నో తీపి జ్ఞాపకాలతో భర్తతో గడుపుదామనుకున్న దివ్యకు ఆమె భర్త మృగంలా ఎదురుపడ్డాడు. ఉదయం బయటకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చి తన భార్యపై అకారణంగా పిడుగుద్దులు కురిపించాడు. ఆ దాడిని ఆమె తట్టుకోలేక ఇంటి నుంచి బయటకు పరుగుపెడుతుండగా నూకరాజు తనతో తెచ్చుకున్న పదునైన వేట కత్తితో ఆమెను వెంబడించి విచక్షణా రహితంగా ఆమె మెడపై నరికాడు. అదే సమయంలో దివ్య తోటికోడలు తల్లి అడ్డుపడడంతో ఆమెపై కూడా నూకరాజు కత్తితో దాడి చేశాడు. దాంతో ఆమె చేతివేళ్లు రెండు తెగిపడ్డాయి. దివ్య మెడ భాగం సగం తెగిపోవడంతో ఆమె గిలగిలా తన్నుకుంటూ తీవ్ర రక్త స్రావంతో కుప్పకూలి తనువుచాలించింది. సమాచారం అందుకున్న వన్‌టౌన్ సీఐ వాడవెల్లి సురేష్‌బాబు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించారు. అయితే స్కూల్ నుంచి మధ్యాహ్నం ఇంటికి వచ్చిన పిల్లలు ఇద్దరు అమ్మ అన్నం పెట్టమ్మ అంటూ విగతజీవురాలైన దివ్యను అడుగుతుండడం చూపరుల కంటతడిపెట్టించింది. ఓ పక్క తల్లి లేక మరో పక్క తండ్రి జైలుకు వెళ్లడంతో ఆ చిన్నారుల పరిస్థితి అగమ్య గోచరమైంది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు పైపైకి

- కిలో రూ.300 వరకు అమ్మకాలు
- వారం రోజుల్లో కిలో రూ.80లు పెరిగిన ధర



తుని రూరల్/గండేపల్లి, ఫిబ్రవరి 29: చికెన్ ధర కొండెక్కి కూర్చింది. చికెన్ ధర వారం రోజుల్లో కిలోకు రూ.100 పెరిగింది. దీంతో ప్రస్తుతం కిలో రూ.300 వరకు పలుకుతుంది. చికెన్‌ధరలు గణనీయంగా పెరగడానికి కారణం కోళ్ళ ఉత్పత్తులు తగ్గడమే కారణమని కోళ్ల నిర్వాహకులు, వ్యాపారులు అంటున్నారు. మార్చి, ఏప్రిల్‌లలోకూడా ఇదే పరిస్థితి కొనసాగేలా ఉంది. గుడ్డు ధర కూడా ఇలాగే కొనసాగుతుంది. బహిరంగ మార్కెట్‌లో రూ.5నుంచి రూ.7 వరకు అమ్మకాలు జరుపుతున్నాయి. కార్తీకమాసం సమయంలో కోడిమాంసం ధరలు భారీగా పడిపోవడం, కేజీ రూ.130కే అమ్మిన పరిస్థితులు ఏర్పడటంతో అప్పట్లో కోళ్లఫారాల యాజమాన్యాలు నష్టాలు చవిచూడడంతోపాటు ఇతర జిల్లాల్లో కోళ్లకు బర్డ్‌ఫ్లూ లక్షణాలు వెలుగుచూడడంతో కోళ్ల పెంపకందారులు పెంపకాన్ని ఒక్కసారిగా తగ్గించేశారు. మార్కెట్‌లో అయోమయం పరిస్థితులు తలెత్తడంతో తల్లికోళ్ళను కూడా గిట్టుబాటు కాక అమ్మేశారు. ఫలితంగా ఉత్పత్తి తగ్గి కోళ్ళ కొరతతో మాంసానికి డిమాండ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో చికెన్ ధరలు అంతకంతకూ పెరుగుతూ వస్తున్నాయి. హోల్‌సేల్‌గా కోళ్ళ ధర రూ.70 నుంచి రూ.80లకు ఎవచ్చేదని అయితే ఈ వారం రోజుల వ్యవధిలోనే కిలో హోల్‌సేల్‌గా రూ.140 నుంచి రూ.150లకు పెరిగిందని, దీంతో మాసం కిలో రూ.280 నుంచి రూ.300లకు గిట్టుబాటు కాదని వ్యాపారులు అంటున్నారు.

దీక్ష విరమించిన సూర్యచంద్ర

గోకవరం, ఫిబ్రవరి 29: గోకవరం మండలం అచ్యుతాపురంలో ఆరు రోజులుగా అంతిమ ఆమరణ నిరాహారదీక్ష పేరుతో ఆందోళనకు దిగిన జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పాటంశెట్టి సూర్యచంద్ర దంపతులు గురువారం తమ దీక్షను విరమించారు. జనసైనికుల కోరిక మేరకు తాము స్వచ్ఛందంగా నిరసన దీక్షను వీడుతున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సూర్యచంద్ర మాట్లాడుతూ జగ్గంపేట సీటు దక్కక పోయినప్పటికీ తనకు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై ఎటువంటి కోపతాపాలు లేవన్నారు. అయితే తాను నాలుగేళ్లుగా పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించినా సీటు ఎందుకు నిరాకరించారో అర్థం కావడం లేదన్నారు. ఎప్పటికైనా తాను అసెంబ్లీలో అడుగు పెడతానని సూర్యచంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల్లో జనసైనికులతో చర్చించి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

అవినీతి అధికారికి
మూడేళ్ల జైలు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 29(ఆంధ్రజ్యోతి): అవినీతి అధికారికి కోర్టు జైలు శిక్ష విధించింది. అవినీతి నిరోధకశాఖ(ఏసీబీ) డీఎస్పీ డి.శ్రీహరిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కపిలేశ్వరపురం, ఆలమూరు మండలాల్లోని రేషన్ దుకాణాలకు మండపేట నుంచి నిత్యావసర వస్తువులు సరఫరా చేయడానికి వర్క్ ఆర్డర్ కోసం తన కుమారుడిని కాకినాడలోని పౌరసరఫరాలశాఖలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న ముదుగు జాన్ కెన్నడి రాజ్‌కుమార్ లంచం అడుగు తున్నారని పెనికేరుకు చెందిన వైట్ల వెంకట్రావు ఫిర్యాదు చేశారు. 2016 సెప్టెంబరు 23న వెంకట్రావువద్ద నుంచి రాజ్‌కుమార్ రూ.20వేలు లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నేరం రుజువు కావడంతో రాజమహేంద్రవరంలోని ఏసీబీ కేసుల ప్రత్యేకకోర్టు నేరస్తుడికి గురువారం మూడేళ్ల జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధించింది. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పి.శేషయ్య, ఎంవీ దుర్గాప్రసాద్ వాదనలు వినిపించారని.. ఏసీబీ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేశారని డీఎస్పీ తెలిపారు.

సత్యదేవుడికి రూ.20కోట్లు ప్రసాద్ స్కీం నిధులు

- మంజూరు చేస్తూ కేంద్రం ఆదేశాలు



అన్నవరం ఫిబ్రవరి 29: ప్రముఖ పుణ్యక్షేత్రం సత్యదేవుడి ఆలయంలో భక్తుల సౌకర్యాల కల్పనకు కేంద్ర ప్రభుత్వ పథకం అయిన ప్రసాద్ స్కీం నిధులు ఎట్టకేలకు మంజూరయ్యాయి. దాదాపు 8ఏళ్లుగా ఈ పథకం నిధులు కోసం భక్తులు, అధికారులు ఎదురుచూస్తున్నారు. 2015లో దీనిపై ప్రతిపాదన పంపించాలని కేంద్ర టూరిజం అధికారులు లేఖ రాయడంతో రాష్ట్ర టూరిజం అధికారులు దేవస్థానం అధికారులు రూ.92కోట్ల పనులకు ప్రతిపాదన పంపించారు. వీటిని తగ్గించి పంపించాలని రూ.50కోట్లు మాత్రమే వస్తాయని తెలపడంతో మరోసారి కొన్ని పనులు తీసివేసి రూ.50కోట్లకు అంచనాలు పంపించారు. దీనిపై ఆశలు వదులుకున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం రూ.20కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వీటితో ప్రధానంగా అన్నదాన భవనం నిర్మించాలని ఆలోచన చేస్తున్నారు. దీనికి రూ.10కోట్లు వ్యయం కానుండగా మిగిలిన రూ.10కోట్లతో అత్యవసర పనులకోసం ఛైర్మన్, సభ్యులతో ఈ నెల 7న జరిగే పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయిస్తారు.

టమాటా నేలచూపులు

- కిలో రూ.5కు పడిపోయిన ధర



గండేపల్లి, ఫిబ్రవరి 29: ప్రస్తుత పరిస్థితుల్లో టమాటా నేల చూపులు చూస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.5 పలుకుతూ రైతులకు నష్టాన్ని మిగుల్చుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కోత కూలి రావడం లేదని ఆవేదన చెందుతున్నారు .ఇదే టమాట 8నెలలు కిందట కిలో రూ.200కు పైగా ధర పలికి రైతులకు లాభాలు తెచ్చిపెట్టడంతో పాటు కొనుగోలుదారులకు చుక్కలు చూపించిన సంగతి తెలిసిందే. ఈ టమాటలకు అప్పట్లోసెక్యూరిటీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పరిస్థితులు ఉన్నాయి. అయితే రానురాను ఈ టమాటా సాగు పెరగడంతో ధర దఫదఫాలుగా తగ్గికుంటూ వచ్చింది. మధ్యమధ్యలో ధర పెరిగినప్పటికీ ప్రస్తుతం కిలో ధర రూ.5లకు పడిపోయింది.దీంతో రైతులు నష్టాలు ఎదుర్కొంటున్నామంటున్నారు. మళ్లీ ఈ టమాటా ఎప్పుడు లాభాల్లోకి తీసుకువెళుతుందోనని రైతులు ఆశగా చూస్తున్నారు. అయితే రైతులకు లాభాలు రానప్పటికీ రీసెల్ వ్యాపారులు, చిరు వ్యాపారులు కిలో రూ.30లు పైగా అమ్ముకుంటూ లాభాలు పొందుతున్నరని చెప్పవచ్చు.

ఊపందుకున్న డిజిటల్ పేమెంట్‌లు

- సన్నగిల్లిన కరెన్సీ చలామణి
- రూ.10 కమీషన్‌పై ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్న వ్యాపారులు
- ఎక్కడికక్కడ ఫోన్‌పే చేసి నగదు పొందుతున్న వినియోగదారులు

కరప, ఫిబ్రవరి 29: మారుతున్న కాలంతోపాటు డిజిటల్ పేమెంట్‌లు ఊపందుకుంటున్నాయి. దీంతో కరెన్సీ చలామణి సన్నగిల్లుతోంది. ఇదే అదునుగా రూ.10 కమీషన్‌పై కొందరు వ్యాపారులు ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఇదే తరహాలో కాకినాడ జిల్లా కరప మండలం గొర్రిపూడిలో ఒక ఇంటి ముందు ఫోన్‌పే చేయబడును అనే ఫ్లెక్సీను ఏర్పాటుచేశారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఇళ్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మరీ ఈ వ్యాపారాలు చేస్తున్నారు. బడ్డీ కొట్టు నుంచి మాల్స్ వరకు ప్రతి కొనుగోలుకు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి పేమెంట్ యాప్‌లను వినియోగిస్తున్నారు. రూపాయినుంచి వందలు, వేలల్లో చేసే కొనుగోళ్లకు పేమెంట్ యాప్‌ల స్కానర్స్‌ను ఉపయోగించి క్షణ కాలంలో బిల్లులు చెల్లిస్తున్నారు. వీటితోపాటు క్రెడిట్, డెబిట్ కార్డుల వినియోగించేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. జేబు దొంగలు, చిల్లర సమస్య నుంచి విముక్తి, ఇతర పలు రకాల ప్రయోజనాలు ఉండడంతో డిజిటల్ లావాదేవీలు చేసేందుకు వినియోగదారులు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో అధిక శాతం మంది చేతిలో సెల్, జేబులో కార్డులు తప్ప కరెన్సీ తీసుకెళ్లడానికి ఇష్టపడడంలేదు. దీన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది తమ వ్యాపార దృక్పథాన్ని ప్రదర్శించి ఎక్కడికక్కడ ఫోన్‌పే ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. పేమెంట్ యాప్‌ల్లో డబ్బులు వేయాలన్నా లేక నగదు కావాలన్నా కమీషన్ తీసుకుంటూ తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు. అది ఎటువంటి లావాదేవి అయినా, ఎంతైనా సరే ఒక వెయ్యికి రూ.10 చొప్పున కమీషన్‌గా తీసుకుంటూ రెండు చేతుల సంపాదిస్తున్నారు. ఈ ఐడియా బాగుండడంతో ఎక్కడికక్కడ పలువురు కిరాణా, ఫ్యాన్సీ దుకాణదారులతోపాటు ఔత్సాహికులు ఈ తరహా వ్యాపారానికి తెరదీస్తున్నారు. పెదపూడి మండలం కాండ్రేగుల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పది రూపాయల కమీషన్‌పై లక్షలాది రూపాయల డిజిటల్ లావాదేవీలు నిర్వహించడంతో ఇటీవల ఐటీశాఖ నుంచి అతడు నోటీసులు అందుకున్నట్టు తెలిసింది. డిజిటల్ పేమెంట్స్ యాప్‌లను ఉపయోగించి సరికొత్త వ్యాపారానికి శ్రీకారం చుట్టడం సర్వత్రా చర్చనీయాంశమైంది.



కరప : గొర్రిపూడిలో ఒక ఇంటి వద్ద ఫోన్‌పే చేయబడునని ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ

'ఫ్యాన్ రెక్కలు విరిసేందుకు ప్రజలు సిద్ధం'

మండపేట, ఫిబ్రవరి 29: త్వరలో జరిగే ఎన్నికల్లో వైసీపీ పార్టీ గుర్తు ఫ్యాన్ రెక్కలు విరిసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావటం ఖాయమన్నారు. బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలో ఒకటో వార్డు వీరభద్రపురంలో ఆయన పర్యటించారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- మామిడికుదురు తహసీల్దార్ మేరికమ్మ
- ఎన్నికల విధులపై మామిడికుదురు, పి.గన్నవరం, ఆత్రేయపురంలో మహిళా ఉపాధ్యాయులకు శిక్షణ

టీడీపీ, జనసేన ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి



టీడీపీ, జనసేన పార్టీల కార్యాలయంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

రావులపాలెం, ఫిబ్రవరి 29: 'వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ నష్టపోయింది.. ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి నెలకొంది... మరలా పురోభివృద్ధి చెందాలంటే టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలి' అని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు పేర్కొన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ప్రప్రథమంగా రావులపాలెం మండలం కొమరాజులంకలో టీడీపీ-జనసేన ఉమ్మడి పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు. గురువారం దానిని సతీష్‌రాజు, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు ప్రారంభించారు. ఈసందర్భంగా సతీష్‌రాజు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌కల్యాణ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి పయనిస్తున్నారన్నారు. ఉమ్మడిగా అధికారంలోకి తెచ్చేందుకు ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు మద్దతుగా నిలవాలన్నారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తల మధ్య విద్వేషాలు సృష్టించి లబ్ధి పొందాలని వైసీపీ నాయకులు చూస్తున్నారన్నారు. ఇరు పార్టీల నాయకులు ఐకమత్యంగా ఉండి ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావును గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రాల నాగభూషణం, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల సుబ్బారాయుడు, జనసేన గ్రామ శాఖ గంధం సూరిబాబు, నాయకులు గుత్తుల ఏడుకొండలు, బద్దా ఏసు, గుర్రాల రాజు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



చింతలూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల పూజలు

ఆలమూరు, ఫిబ్రవరి 29: నిత్య వైకుంఠ ద్వారంగా పేరొందిన చింతలూరులో వేంకటేశ్వరస్వామి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి సన్నిధిలో వైఖానసాగమ పండితుడు వాడపల్లి గోపాలాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు ఉత్సవాలను శాస్త్రోక్తంగా మొదలు పెట్టారు. ముందుగా స్వామివారికి పవిత్రోత్సవం, తిరుప్పావడ, మహా సంప్రోక్షణ నిర్వహించారు. అగ్నిమథనం, అగ్ని ప్రతిష్ఠాపన, సుందర యాగం, పతాకావిష్కరణ జరిపారు. పలువురు ప్రముఖుల ఆధ్యాత్మిక ప్రవచనాల అనంతరం స్వామివారిని శేషవాహనంపై ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు బ్రహ్మోత్సవాలను తిలకించి పునీతులయ్యారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నసమారాధన చేశారు.

చంద్రబాబు, లోకేశ్‌పై గొల్లపల్లి ఆరోపణలు తగవు



మాట్లాడుతున్న మాజీ మంత్రి సుజయ్‌రంగారావు

రాజోలు, ఫిబ్రవరి 29: గొల్లపల్లి సూర్యారావు వాస్తవాలు చెప్పడం నేర్చుకోవాలని మాజీ మంత్రి సుజయ్‌రంగారావు హితవు పలికారు. తాటిపాకలోని ఎంపీపీ కేతా శ్రీనివాస్ నివాసం వద్ద గురువారం జరిగిన నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఆయనతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, పార్లమెంటు ఇన్‌చార్జి గంటి హరీష్‌మాధుర్ పాల్గొన్నారు. సమన్వయ కమిటీ సభ్యుల నుంచి ప్రస్తుత రాజకీయ పరిణామాలపై అభిప్రాయ సేకరణ చేశారు. అనంతరం సుజయ్‌రంగారావు మీడియాతో మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో టీడీపీ చాలా బలంగా ఉందన్నారు. గొల్లపల్లి సూర్యారావు ఇటీవల వైసీపీలోకి వెళ్లి చంద్రబాబు, లోకేష్‌లపై అవాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఇద్దరు మినహా ఎవరూ పార్టీని వీడలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన అభ్యర్థిగెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో మంగెన భూదేవి, బందెల పద్మ, కాండ్రేగుల భవానీలావణ్య, కేతా వెంకటలక్ష్మి, మోకా పార్వతి, ముదునూరి చినబాబు రాజు, చెల్లింగి సత్యనారాయణ, గెడ్డం సువర్ణరాజు, గెడ్డం సింహ, సాగి పాపయ్యరాజు, యెనుమల నాగు, గుబ్బల శ్రీనివాస్, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, మొల్లేటి శ్రీనివాస్, చాగంటి స్వామి, రాపాక నవరత్నం, తాడి సత్యనారాయణ, ఉల్లంపర్తి భాస్కరరావు, చెల్లింగి లీలామోహన్‌శ్రీనివాస్, భక్తుల రవీంద్రనాథ్, కట్టా వెంకటరమణ, రాపాక ఆనందకుమార్, కోళ్ళ జయేంద్రకృష్ణ, కసుకుర్తి త్రినాధస్వామి, కడలి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మట్టి, ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయాలని ఆందోళన



పి.గన్నవరం, ఫిబ్రవరి 29: మానేపల్లి శివారు లంక భూముల్లో జరుగుతున్న ఇసుక, మట్టి తవ్వకాలు నిలుపుదల చేయాలని మానేపల్లి శివారు శివాయిలంక గ్రామస్తులు డిమాండ్ చేశారు. గోదావరి నదీపాయ చెంతన 200కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, తీరం వెంబడి మట్టి, ఇసుక తవ్వకాలతో మాగ్రామం ఉనికికే ప్రమాదం వాటిల్లితుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ తవ్వకాలపై ఎన్నో సార్లు సంబందిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఫలితం లేదన్నారు. తవ్వకాలు నిలుపుదల చేయకపోతే మాభూములు గోదారమ్మ ఒడిలో కలిసిపోతాయన్నారు. ఇప్పటికే వ్యవసాయ భూములు నదీకోతకు గురై ఈప్రాంతం చెరువులుగా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే తవ్వకాలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుచ్చకాయల సాయిబాబు, ఒంగ్రు భాస్కరావు, పుచ్చకాయల సత్యనారాయణ, ఏడుకొండలు, మానుకొండ ఏడుకొండలు, పోతుల రాజు పాల్గొన్నారు.

స్టడీమెటీరియల్ పంపిణీ

మామిడికుదురు, ఫిబ్రవరి29: రాజోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కరవాక హైస్కూల్‌లోని 10వ తరగతి విద్యార్థులకు గురువారం స్టడీమెటీరియల్‌ను పంపిణీ చేశారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు యేడిద కవీంద్ర మాట్లాడుతూ మండల స్థాయిలో విద్యార్థులకు ప్రోత్సాహకాలు రోటరీ క్లబ్ ద్వారా అందిస్తామన్నారు. దార్ల పెదబాబు, కిస్వర్ మొహిద్దీన్, లక్ష్మణరావు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు స్థలం పరిశీలన

మండపేట, ఫిబ్రవరి 29: కంపోస్టుయార్డు స్థలాన్ని చైర్‌పర్సన్ దుర్గారాణి, కమిషనర్ బి.రాము పరిశీలించారు. వార్డులోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలి



మామిడికుదురు: ఎన్నికల విధులపై అవగాహన కల్పిస్తున్న మేరికమ్మ

మామిడికుదురు, ఫిబ్రవరి 29: ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ ఎం.మేరికమ్మ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు ఈవీఎంలు, వీవీప్యాట్ల పనితీరుపై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా ఉద్యోగులు పనిచేయాలన్నారు. ఈవీఎంల పనితీరులో సమస్యలు ఉత్పన్నమైతే సాంకేతిక సిబ్బందిని సంప్రదించాలన్నారు. 88మంది పీవో, ఏపీవో, ఓపీవోలకు శిక్షణ ఇచ్చారు. ఎంఈవో లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయని సీహెచ్ నిరంజని, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

పి.గన్నవరం, ఫిబ్రవరి 29: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఉద్యోగి ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలని ఆర్వో ఎ.శ్రీరామచంద్రమూర్తి సూచించారు. స్థానిక మండలపరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులపై మహిళా ఉద్యోగులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ జరిగే రోజు పీవో, ఏపీవో, ఓపీవోలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. టెండర్ ఓటు, చాలెంజ్ ఓటులపై అవగాహన కల్పించారు. అనంతరం ఈవీఎంల పనితీరుపై 133మంది మహిళా ఉద్యోగులకు వివరించారు. అయినవిల్లి, మామిడికుదురు తహసీల్దార్లు డీఎల్ ప్రమద్వార్, ఎం.మరికమ్మ, ఎంపీడీవో త్రిశూలపాణి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ డి.శ్రీనివాస్, ఎంఈవో కె.హెలీనా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ఆత్రేయపురం, ఫిబ్రవరి 29: ఎన్నికల విధులపై ఉపాధ్యాయులకు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. పీవో, ఏపీవోలుగా విధులు నిర్వర్తించనున్న మహిళా ఉపాధ్యాయులకు తహసీల్దారు, ఏఈఆర్వో వెంకటరామయ్య శిక్షణ ఇచ్చారు. మండల ఈవీఎం మాస్టర్ ట్రైనీ ఎస్.ప్రసాద్ ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు, ఎంఈవోలు ప్రసాదరావు, సాహెబ్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



రాయవరం జూనియర్ కళాశాలలో హాల్ టిక్కెట్ నెంబర్లు వేస్తున్న సిబ్బంది.

రాయవరం, ఫిబ్రవరి 29: రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి1నుంచి 15వరకు జరిగే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ప్రిన్సిపాల్ డీవీవీ నాగేశ్వరరెడ్డి గురువారం తెలిపారు. రాయవరం ప్రభుత్వ కళాశాల, స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులు 209మంది, ద్వితీయ సంవత్సరానికి చెందిన 151 మంది పరీక్షలు రాస్తారన్నారు. అనంతరం ఇన్విజిలేటర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో పరీక్షలకు సీఎస్‌గా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ నాగేశ్వరరెడ్డి మాట్లాడారు. ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయన్నారు. ఈపరీక్షలకు డీవోగా సత్యనారాయణ వ్యవహరిస్తారన్నారు.

అంబాజీపేట: పుల్లేటికుర్రు ఏవీఎస్,అంబాజీపేట ఎస్ఎన్ఎం జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేసినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ఏవీఎస్ రాఘవాచార్యులు, ఎస్.రాధమణి తెలిపారు. పుల్లేటికుర్రులో 286మంది విద్యార్థులు, అంబాజీపేటలో 390మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఆయా కళాశాలల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

రావులపాలెం: ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు అధికారులు తెలిపారు. జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం 473 మంది, రెండో సంవత్సరం 510మంది, నాన్నరాజు జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం420మంది, రెండో సంవత్సరం 250మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఆయా కళాశాలల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమణల నుంచి రక్షించండి

మున్సిపల్ సమావేశంలో సభ్యుల డిమాండ్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి

రామచంద్రపురం, ఫిబ్రవరి 29: స్థానిక వీఎస్ఎం కళాశాలకు వెళ్లే దారిలో లారీ యూనియన్ ఆఫీస్ ప్రక్కన కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించి 40అడుగుల దారిని నిర్మించారని, దీనిని వెంటనే నిలిపివేయాలని పట్టణంలోని 26 కులాలకు చెందిన శ్మశానవాటిక స్థలాన్ని రక్షించాలని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవిని కోరారు. చైర్‌పర్సన్ శ్రీదేవి అధ్యక్షతన గురువారం కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం కొరకు 34 అంశాలను ప్రవేశపెట్టగా పలు టెండర్లకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన 30వ అంశంపై చర్చ జరిగింది. పట్టణంలో నాలుగు పార్కుల అభివృద్ధికి రుడా రూ.2కోట్ల నిధులు మంజూరు కాగా సభ్యులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. గత కౌన్సిల్‌లో రుడా నిధులతో పట్టణ శివారు వై.జంక్షన్ లేఅవుట్‌లో రూ.కోటితో రెండు పార్కులను, రూ.50 లక్షలతో హౌసింగ్ బోర్డులోని పార్కును, రూ.50లక్షలతో లలితానగర్‌లోని పార్కును అభివృద్ధి చేసేందుకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కాగా ప్రస్తుతం కౌన్సిల్ సమావేశంలో హౌసింగ్ బోర్డు కాలనీలో వున్న పార్కు స్థలం చిన్నది కావడం, వై.జంక్షన్‌లో వున్న పార్కులు ఊరికి దూరంగా ఉండడంతో ప్రజలకు ఉపయోగంలేదని పలువురు కౌన్సిలర్లు దరఖాస్తుచేశారని, అందువల్ల మొత్తం రూ.2కోట్లతో లలితానగర్‌లోని పార్కును అభివృద్ధి చేసేందుకు కౌన్సిల్ ఆమోదాన్ని కోరుతున్నామని చైర్‌పర్సన్ శ్రీదేవి తెలిపారు. 6వ వార్డు కౌన్సిలర్ మేడిశెట్టి వెంకటలక్ష్మి మాట్లాడుతూ గత కౌన్సిల్‌లో ఆమోదం తెలిపిన విధంగా మొత్తం నాలుగు పార్కులను అభివృద్ధి చేయాలని కోరారు. వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వైజంక్షన్ ఊరికి దూరం కావడంతో ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని, లలితానగర్‌లో వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ పార్కు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందన్నారు. దీంతో కౌన్సిల్ సభ్యులు 30వ అంశానికి ఆమోదం తెలిపారు. అనంతరం జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, వైసీపీ కౌన్సిలర్లు బొక్కా సత్యన్నారాయణ, కట్టా శ్రీరాములు మాట్లాడుతూ లారీ యూనియన్ ఆఫీస్ ప్రక్కన గల శ్మశాన స్థలాన్ని కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకుని రోడ్డు వేశారని, విజిలెన్స్ కమిటీవేసి ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలని కోరారు. చైర్‌పర్సన్ శ్రీదేవి స్పందిస్తూ ఇప్పటికే అధికారులు ఆస్థలాన్ని పరిశీలించారని, పోలీసు శాఖ నివేదిక ఇచ్చిన అనంతరం ఆక్రమణదారులపై మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందన్నారు. వైస్ చైర్మన్-2 చింతపల్లి నాగేశ్వరరావు, డీఈ దుగ్గిరాల దుర్గాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చర్యలు

మండపేట, ఫిబ్రవరి 29: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ శ్రీధర్ చెప్పారు. మండపేటలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఎన్నికలు జరిగే నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రంలో పోలీసులు బసచేస్తారన్నారు. ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట రామచంద్రపురం డీఎస్పీ రామకృష్ణ, పట్టణ సీఐ అఖిల్‌జమా, ఎస్ఐ హరికోటిశాస్త్రి, మున్సిపల్ కమిషనర్ రాము తదితరులు ఉన్నారు.



టీడీపీ కార్యాలయం ప్రారంభం



పూజలు చేస్తున్న దాట్ల బుచ్చిబాబు దంపతులు

ముమ్మిడివరం, ఫిబ్రవరి 29: స్థానిక టీటీనగర్‌లో నూతనంగా నిర్మించిన టీడీపీ కార్యాలయాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాట్ల బుచ్చిబాబు ప్రారంభించారు. గురువారం ఉదయం 9.58గంటలకు బుచ్చిబాబు, పార్వతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్చి 5న ఈపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసే టీడీపీ, జనసేన నియోజకవర్గ సమావేశాలకు అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, తాడి జానకీరామ్, పొద్దోకు నారాయణరావు, మందాల గంగసూర్యనారాయణ, అర్ధాని శ్రీనివాస్, దొమ్మేటి రమణకుమార్, నడింపల్లి సుబ్బరాజు, కాకర్లపూడి రాజేష్, పొత్తూరి విజయభాస్కరవర్మ, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి బాబి, చిక్కాల అంజిబాబు, అడబాల సతీష్‌కుమార్, గొల్లపల్లి గోపి, పిల్లి నాగరాజు, పొన్నమండ రామలక్ష్మి, దాసరి జగదీశ్వరి, దాట్ల బాబు, రంకిరెడ్డి రాంబాబు, యాళ్ళ ఉదయ్, పాయసం చిన్ని, బొక్కా రుక్మిణి, వాసంశెట్టి అమ్మాజీ, కుడుపూడి మల్లేశ్వరి, కొండేటి వెంకటలక్ష్మి, చింతలపూడి ధనలక్ష్మి, మందాల నాగసత్య మంగా కుమారిబుజ్జి పాల్గొన్నారు.

పుదుచ్చేరి కాంగ్రెస్ అభ్యర్థిగా వైద్యలింగం

యానాం, ఫిబ్రవరి 29: పుదుచ్చేరి లోక్‌సభ స్థానం కాంగ్రెస్ పార్టీ తరుపున వి.వైద్యలింగం పేరును పార్టీ ప్రతిపాదిస్తున్నట్లు మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి తెలిపారు. ఇండియా కూటమి పార్టీలు తమిళనాడులోని 39సీట్లు సర్దుబాటుపై చర్చలు జరుపుతున్నామని, తర్వాత పుదుచ్చేరి గురించి చర్చ జరుగుతుందన్నారు.

పంట కోత ప్రయోగంతో ధాన్యం ఉత్పత్తి అంచనా

ఆలమూరు, ఫిబ్రవరి29: జిల్లా వ్యవసాయాధికారి బోస్‌బాబు గురువారం ఆలమూరులో పర్యటించి వరి పొలాలను పరిశీలించారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం వ్యవసాయశాఖ కార్యాలయంలో పంట కోత ప్రయోగాలపై వ్యవసాయ సహాయకులకు ఇస్తున్న శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. పంట కోత ప్రయోగాల వల్ల రాష్ట్రంలో ఎంత ధాన్యం ఉత్పత్తి అవుతుందో అంచనా వస్తుందన్నారు. గ్రామాన్ని యూనిట్‌గా చేసుకుని నాలుగు ప్రయోగాలు చేస్తామని, తద్వారా క్రాప్ ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకుడు కాకి నాగేశ్వరరావు, నాలుగు మండలాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలు, జనసైనికులను రెండుకళ్లుగా భావిస్తా

కొత్తపేట, ఫిబ్రవరి 29: టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులను రెండు కళ్లుగా భావిస్తానని... అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తానని టీడీపీ కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఆశయం కోసం కొత్తపేట నియోజకవర్గంలో వైసీపీని తరిమికొట్టి రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడేలా కలిసి పనిచేద్దామన్నారు. రెండు పార్టీల్లోని సీనియర్లు, యువనేతలను కలుపుకుని కార్యక్రమాలు చేపడతామన్నారు. జనసేన నాయకుల గౌరవానికి, ప్రాధాన్యతకు లోటు లేకుండా టీడీపీ శ్రేణులు గౌరవించాలన్నారు. సమష్టిగా పనిచేస్తూ టీడీపీ-జనసేన పొత్తును విజయవంతం చేయాలని సత్యానందరావు పిలుపునిచ్చారు.

వైభవంగా శ్రీలక్ష్మీ గణపతి ఆలయ శిఖర ప్రతిష్ఠ

మామిడికుదురు, ఫిబ్రవరి 29: మామిడికుదురు హైస్కూల్ రోడ్డులో విశ్రాంత ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ వాసంశెట్టి సత్యనారాయణమూర్తి నిర్మించిన శ్రీలక్ష్మీగణపతి ఆలయ విగ్రహ శిఖరప్రతిష్ఠా మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. మాఘపంచమి రోజున ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా చేశారు. ఈసందర్భంగా పంచామృతాలతో అభిషేకాలు, హోమాలు, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు శిఖరంపై నుంచి బూరెలు వేశారు. అనంతరం జరిగిన భారీ అన్నసమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వాసంశెట్టి సత్యనారాయణమూర్తి, వెంకటరమాకాంత్ బాబు-కవిత, మట్టపర్తి త్రిమూర్తులు-గంగారత్నం దంపతులు, వాసంశెట్టి వెంకట్రావు ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలన్నీ ఘనంగా జరిగాయి.

టీడీపీ-జనసేన ప్రభుత్వంతో ప్రజాపాలన: బండారు



ఏనుగులమహాల్‌లో బాబుష్యూరిటీ పత్రాలను పంపిణీ చేస్తున్న బండారు

కొత్తపేట, ఫిబ్రవరి 29: రాష్ట్రంలో ప్రజాపాలన కావాలంటే వైసీపీ అరాచక పాలనను అంతమొందించాలని టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. గురువారం కొత్తపేట శివారు ఏనుగుల మహాల్‌లో నిర్వహించిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బండారు ఇంటింటికీ వెళ్లి గ్యారంటీ కరపత్రాలు అందజేసి తనను గెలిపించాలని కోరారు. టీడీపీ, జనసేన నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. వానపల్లిలో కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో కొత్తపేట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బండారు సత్యానందరావు ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలువేసి దుశ్శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లి భీమారావు, నాయకులు నూకల వీరన్న, గనిశెట్టి వీరేష్, పల్లి మంగాయమ్మ, పల్లి ఏసు తదితరులు పాల్గొన్నారు.

తాటాకిల్లు దగ్ధం

రాయవరం, ఫిబ్రవరి29: సోమేశ్వరం పంచాయతీ ప్రక్కవీధిలో సాయిబాబా ఆలయం సమీపంలో గురువారం తాటాకిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన మట్టా ఏసురాజు తాపీమేస్త్రీగా జీవనం సాగిస్తున్నాడు. బంధువుల ఇంట్లో జరిగే వివాహానికివెళ్లారు.ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంట్లో చిటీ పాడిన నగదు రూ.లక్ష, ఇతర సామగ్రి దగ్ధమయ్యాయి. స్థానికంగా జరిగిన వివాహ వేడుకల సందర్భంగా వేసిన తారాజువ్వ పడి తాటాకిల్లు దగ్ధమైందని భావిస్తున్నారు. రూ.2లక్షలఆస్తినష్టం ఏర్పడింది. రామచంద్రపురం ఇన్‌చార్జ్ ఫైర్‌ఆఫీసర్ ఐవీ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సిబ్బంది మంటలను ఆపారు.

సినిమా గైడ్

అమలాపురం

వెంకటరామ	: సుందరం మాస్టర్
వెంకటరమణ	: ఈగల్
శ్రీలలిత	: సిద్ధార్థరాయ్
శేఖర్ స్క్రీన్-1	: హనుమాన్
శేఖర్ స్క్రీన్-2	: ముఖ్య గమనిక
రమా	: గుంటూరు కారం
గణపతి	: ఐ హేట్ లవ్
వెంకటపద్మావతిస్క్రీన్-1	: ఊరుపేరు భైరవకోన
వెంకటపద్మావతి స్క్రీన్-2	: అంబాజీపేట మ్యారేజీ బ్యాండు

వికలాంగుల గర్జనను విజయవంతంచేయాలి

మండపేట, ఫిబ్రవరి 29: వికలాంగుల సమస్యలు పరిష్కారం కోసం మార్చి 9న గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో చేపట్టే గర్జన సదస్సును విజయవంతం చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ కోర్ కమిటీ కన్వీనర్ అద్దె రాంబాబు దివ్యాంగులకు పిలుపునిచ్చారు. మండ పేటలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అలాగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దూళి జయరావు మాట్లాడుతూ వికలాంగుల గర్జన సభకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ హాజరవుతా రన్నారు. ఈసదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి దివ్యాంగులు తరలిరావాలన్నారు. ఈగర్జనలో దివ్యాంగుల సమస్యలపై చర్చిస్తారన్నారు. సమావేశంలో సంఘ నాయకులు మేడిద సూర్యనారాయణ, శనగల భవాని, కేశన, అనసూరి విజయ, ఆర్.రామకృష్ణ, షేక్ నబి తదితరులు పాల్గొన్నారు.

పాలకమండలి ప్రమాణస్వీకారం

కె.గంగవరం, ఫిబ్రవరి29: కోటిపల్లి శ్రీఛాయాసోమేశ్వరస్వామి దేవస్థానం నూతనపాలక మండలితో గురువారం ఆలయ ఆవరణలో తనిఖీఅధికారి బాలాజీరామ్ ప్రసాద్ పర్యవేక్షణలో ఈవో శ్రీదేవి ప్రమాణం చేయించారు. చైర్మన్‌గా పిల్లి శ్రీనివాసు, సభ్యులుగా మోహమాట శ్రీరాములు, గొడవర్తి రామకృష్ణ, అయినవిల్లి పద్మావతి, ఓలేటి సాయిలక్ష్మి, తీపర్తి సత్యవేణి, పెమ్మాడి దుర్గ, శీలం మాణిక్యం, జంధ్యాల శివ శంకరశర్మ ప్రమాణం చేశారు. ఈకమిటీ రెండేళ్లు కొనసాగనుంది. ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు, మాజీ సర్పంచ్ అయినవిల్లి వీరవెంకట సత్యనారాయణ(అబ్బు), గ్రామపెద్దలు గోదావరి సూరిబాబు, మానే చిన్న, అడపా కృష్ణ, పెమ్మాడి మల్లేశ్, ఓలేటి చినసత్తిరాజు, మల్లాడి సత్యనారాయణ, జుత్తగ శ్యామ్ ప్రసాద్‌పాల్గొన్నారు.

నేడు కాకినాడ కలెక్టరేట్ వద్ద సర్పంచ్‌ల నిరసన

అంబాజీపేట, ఫిబ్రవరి 29: సర్పంచ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాకినాడ కలెక్టరేట్‌లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం చేపట్టే ధర్నాకు ఉమ్మడి జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా తరలిరావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి, పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు కోరారు. ఆర్థిక సంఘం నిధులను జగన్ ప్రభుత్వం కాజేసిందని, వాటిని వెంటనే ఆయా పంచాయతీలకు జమచేయాలని, సర్పంచ్‌ల హక్కుల సాధన తదితర అంశాలపై ధర్నా చేస్తున్నామన్నారు. ధర్నాకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పార్టీలకీతతంగా జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు.

కమలకుమారికి ఎస్టీయూ అభినందన

ముమ్మిడివరం, ఫిబ్రవరి 29: డైట్ ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందిన డీఈవో ఎం.కమలకుమారిని ఎస్టీయూ అభినందించింది. జిల్లా అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్ పళ్ళంరాజు, ఆర్థిక కార్యదర్శి నేరేడుమిల్లి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చొప్పల రాంబాబు డీఈవోను సత్కరించారు. కార్యాలయ సిబ్బందికి బ్యాగ్స్ పంపిణీ చేశారు. పెండింగ్ సమస్యలపై ఎస్టీయూ డీఈవోకు వినతిపత్రం అందజేసింది. ఎస్టీయూ నాయకులు నల్లా రామకృష్ణ, పోలినాటి ప్రసాద్, నిమ్మన సత్యనారాయణ, వేమన వీవీ సత్యనారాయణ, సూదా రామారావు పాల్గొన్నారు.

స్టాలిన్‌బాబును కలిసిన వైసీపీ నేతలు

అంబాజీపేట, ఫిబ్రవరి 29: వైసీపీలో చేరిన సీనియర్ నాయకుడు నేలపూడి స్టాలిన్‌బాబును వైసీపీ నేతలు ఆయన స్వగృహం వద్ద గురువారం కలుసుకున్నారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఖైలా ఆనందరావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, కోట సత్తిబాబు, వెన్నపు రాంబాబు, సత్యనారాయణ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

రూ.లక్ష విరాళం

అంతర్వేది, మార్చి 29: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యాన్నదాన పథకానికి మలికిపురం మండలం గుడిమెల్లంక గ్రామస్తులు ఇందుకూరి సీతమ్మ రూ.లక్ష విరాళం ఇచ్చారు. అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

నామనకు పలువురి పరామర్శ

మామిడికుదురు, ఫిబ్రవరి 29: భార్య వియోగంతో బాధపడుతున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబును గురువారం పలువురు పరామర్శించారు. కృష్ణవేణి చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు, రుద్రరాజు వెంకటరామరాజు, అడబాల శ్రీఆంజనేయులు, మంగెన వెంకటేశ్వరరావు, గంధం పల్లంరాజు, బోణం నాగేశ్వరరావు, పెచ్చెట్టి చంద్రమౌళి, పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

అలీ సేవలు ప్రశంసనీయం

ముమ్మిడివరం, ఫిబ్రవరి 29: ఉద్యోగ విరమణ చేసిన డివిజనల్ సమాచార పౌరసంబంధాల అధికారి ఎండీ విలాయత్ అలీ సేవలు ప్రశంసనీయమని జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కె.లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఎయిమ్స్ కళాశాలలో అలీ సన్మాన కార్యక్రమం జరిగింది. విధి నిర్వహణలో కార్యాలయ సిబ్బంది, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు ఎంతగానో సహకరించారని అలీ అన్నారు. కార్యక్రమంలో సంయుక్త సమాచార కార్యనిర్వాహక ఇంజనీరు కె.శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి, టైపిస్టులు భారతి, శార్వాణి, రికార్డు అసిస్టెంట్ కుమార్, చిట్టిరాజు, ఎం.సతీష్‌కుమార్, జి.రాజు, విఘ్నేశ్వరి పాల్గొన్నారు.

బీటలు వారిన పొలంలో మోటార్‌సైకిల్ రైడింగ్



మామిడికుదురు, ఫిబ్రవరి 29: నగరం గ్రామంలోని గుర్రాల చెరువు ప్రాంతంలో సాగునీరు అందక వరి పొలాలు బీటలు తీశాయి. ఈబీటలు తీసిన పొలంలో స్థానిక రైతు పోలవరపు నాగేశ్వరరావు మోటార్‌సైకిల్ నడుపుతూ నిరసనవ్యక్తం చేశాడు. 200 ఎకరాల వరి పొలాలు సాగునీరు లేక నెర్రలు తీశాయని సమస్యను అధికారులకు విన్నవించినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వేలకు వేలు పెట్టుబడిగా పెట్టామని సాగునీరు అందకపోవడంతో అపారనష్టం వాటిల్లేలా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులకు స్పందించి అవసరమైన సాగునీరు అందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.50వేలు విరాళం

ఆత్రేయపురం, ఫిబ్రవరి 29: కోనసీమ తిరుమల వాడపల్లిలో వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి రామచంద్రపురానికి చెందిన వి.ప్రభాకరరావు-తులసీమహాలక్ష్మి దంపతులు రూ.50వేలు విరాళం సమర్పించారు. గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.1,27,227 లభించినట్టు ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ తెలిపారు.

డిప్యూటీ తహశీల్దారుగా జానకిరామయ్య

రాయవరం, ఫిబ్రవరి 29: రాయవరం డిప్యూటీ తహశీల్దారుగా కె.జానకిరామయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన విజయరేఖ ఎన్నికల బదిలీల్లో ఆలమూరు వెళ్లారు. ఆలమూరు డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న జానకి రామయ్య ఇక్కడకు వచ్చారు.

టీడీపీలో పలువురి చేరిక

మండపేట, ఫిబ్రవరి 29: ఏడిదకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సమక్షంలో గురువారం టీడీపీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన గెద్దాడ భాస్కరరావు, చిట్టూరి శ్రీను దుర్గాప్రసాద్, ఇళ్ల వీరబాబులకు వేగుళ్ల కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీపీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్, డీసీ మాజీ చైర్మన్ కోలుపోటి బాబు, పర్వతిన వీర్రాజు పాల్గొన్నారు.

ఆడ పిల్లలను రక్షించండని ర్యాలీ

యానాం, ఫిబ్రవరి 29: ఆడ పిల్లలను రక్షించండి... ఆడ పిల్లలను చదువు చెప్పండి (బేటి బచావో...బేటి పడావో) నినాదంతో యానాంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పరిపాలనాధికారి కార్యాలయం వద్ద నిర్వహించిన ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్, ఆర్ఎ మునిస్వామి జెండా ఊపి ప్రారంభించారు. యానాం పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో నర్సింగ్, జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు, పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.